స్తున్నాను." "అలా అవితే ఈ తాళం మీవద్దనే పుంచుకుని, కుంప టంటించి, కూర తరుగుతూ వుండండి నేవచ్చేసరికి! 'త్యాగయ్య' సినీమాకు వెడదాం పెందలకడే!" "మరెక్కడకో వెళ్ళవు?" "అక్కడికే వెడతా! ఆమెకూడా భక్తురాలే" "ఆమె?" "ఆమేనండీ!" "ఆడదా?" "ఆడదే! నాలాంటిదే? అయితే నాకంటె లక్షరెట్లెక్కువపెట్టి పుట్టిందేమో! దేవు డామెకు ప్రత్యక్షమయ్యాడు! అంతా భక్తే! అంతా పరవశమే!" అట్లా అవితే ఆఫీసుకు వెళ్ళకుండా నేనూ వస్తాను నీతో!" "మీరు వచ్చేదాకా నేనుండను సుమండీ! భక్తి భక్తే! రక్తి రక్తే! ఇప్పుడు నేను పూర్తిగా భక్తి పరవశురాలనై యున్నాను. మీ రాపినా ఆగఁబోను." అన్నంతపనీ చేసింది ఆమె. నిమిషం ఆగలేదు ఆమె—భర్త తనను ఎక్కడ వెన్నంటిపోతాడో అని ఒకటే పరుగు. "ఈ తాగేసింది సార మేయమో? అప్రమేయమో? తేల్చకుండానే పోతావుటే కొంపలోంచి?" అంటూ వృత్తి కాఫీకప్పు చేతపుచ్చుకు భర్త నట్టింట చతికలబడేలా ఆమె అంతలో అదృశ్యం అయింది.

.... .... .... .... ....

## భావుమఋది ఋాం

"ఓ కురూపుల్లారా! ఓ కబోదు ల్లారా! రాజబాటను కొంచెం వోరగా నడచి పోలేరుటర్రా!" యని అనేటంత యసహ్యాపుటిదిలోకీ, అనుకోనంత యంటరానితనపు టాక్రమణలోకీ, వచ్చేశాడు భావనాచార్యులు.

భావనాచార్యులు యంటే సంపన్నగృహస్థు; స్ఫటికం లాంటి నైర్మల్యంగల ధోవతి, పచ్చని బంగారంలాంటి శరీరాన్ని ధరించి, ఏవేళా పట్టె నామాలు, బ్రాహ్మణ నియమాలు వదలనివాడు.

ఆవలివాళ్ళ వొళ్లు తనను రాచుకోలేదన్నమాట గాని, తనకళ్లు వాళ్ళను చూడక తప్పిందికాదు. తనచెవులు వాళ్ళబాస వినక తప్పిందికాదు. తన భావం వాళ్ళచేతుల్లోవున్న, నెలపురు డింకావెళ్ళని పాపాయిమీదకు ప్రాకక తప్పిందికాదు. "మీ గ్రుడ్డి తనానికి తోడు మీతోవాక పసి గ్రుడ్డా ?" అన్నాడు గట్టిగా గొంతెత్తి యడిగినట్టు, ఆ అడగడంలోనే యడుగంతదూరం గావించుకున్నాడు, తనముఖం జేవురించుకున్నాడు.

"ఒక దబ్బుంటే పడెయ్యండి బాబులూ ! కసరబోకండి. ఆడిమీదకు విసరండి. నా వొళ్లో బిడ్డ ఉంది" అని మగవాని మోచేతి కొక్కెంలో ఉన్న ఆడది అడుక్కొంది.

భావనాచార్యులకు వొళ్ళు మండిపోయింది. అయినా స్వత హాగా యతనికి ఎముకలేవి చేయి కావడంచేత ఒక కానీ గిరాటు వేస్తూ, "మీకేనా శిశువుకూ లేవా కళ్ళు ?" యని అడిగాడు.

ప్రశ్నకు జవాబుగా తల్లి యతి ఉత్సాహంగా "ఈడే మమ్మల్ని నడిపిస్తూవున్నది. ఈడే మాకన్ను !" అంది.

మగ కబోదు "ఓసి ! యదికాదు అరడుగుతూ ఉన్నది. ఆడిక్కళ్ళు కనబడుతూవున్నాయా ?" యని.

తల్లి "కాపడు తూన్నాయోలేదో ఆరే చెప్పాలి. మనకేం చూపులా ?" అంది. అంటూ బిడ్డ నక్కడుంచింది నేలమీదనే.

భావనాచార్యులు ముందుకు చన్నవాడు వెనక్కు చటాల్న వచ్చి ఆ పసికందు రెండు నేత్రాలూ, సెన్నెదురూ కనుగొన్నాడు.

శిశువుకు రెండుకళ్ళూ నిక్షేపంలా గగపిస్తూవున్నాయి. వాని కళ్ళల్లో చెట్లచిగురు, చిన్నగిత్త. ఇంకా రోడ్డంట నడిచే జనం, నింగిని మసలె మబ్బుతునక యన్నీ ప్రతిఫలిస్తూ వున్నాయి.

"వీడికేం, వీడు దివ్యంగా చూస్తూవున్నాడు; దేదీప్యమానంగా ఉన్నాడు! యని అంటూ భావనాచార్యులు వానిచేతిలో ఒక రూపాయ పెట్టాడు.

శిశువు గుప్పిట్లోని రూపాయి సహజస్పర్శను తెలిసికొంటూ అంధుడు "బాబుల్కొ బిడ్డ పాపలున్నట్టున్నారు. వీడు నాకు మేనల్లుడవుతాడు మా బాపుమఱది ప్రేమ వొఠ్ఠి గ్రుడ్డి ప్రేమ. దీని దగ్గఱకూరికే వస్తూపోతూ వయ్యారం వొలికించి వెళ్ళేడు, పిల్లాజెల్లా దీనికిల్లా తయారు. కనేబాధ్యతేకాని పోషించే బాధ్యత లేదంటాడు. ఆడిదుత్తి గ్రుడ్డిప్రేమ" అన్నాడు.

భావనాచార్యులు: ఇంకా మీరిద్దరూ భార్యా భర్తలను కన్నాను దీని మగనికి కళ్ళున్నాయా?" అని అడిగాడు.

"అదీ మారాజులు మీరేచూచి చెప్పాలి" అన్నాడు అంధుడు.

అంధురాలు "లేకేమండీ! ఆడికళ్ళు నా మగని కళ్ళు అంతంతకళ్లు, చేరడేసికళ్ళు! అని కళ్ళు కొలిచి చూపించింది. దానిలో వెలుగెంత విస్తరించిందో! బిడ్డని తన బొమ్మలకల్లా అద్దుకుంది!

భావనాచార్యులు అప్రయత్నంగా కళ్లమూసుకున్నాడు, ఆమె తన కట్టెదుట ఆరుబయట సత్తెగోవులా బిడ్డడికి పాలిచ్చుకుంటూంటే.

అంధుడేమీ కనుగోకుండానే ఇలా అనేడు. "లోకం గ్రుడ్డిది. మమ్మల్నిద్దర్నూ మగడూ పెళ్ళా లనుకుంటుంది!

కాని నన్ను ప్రేమించే గుడ్డిది ఇప్పటి కెక్కడా పుట్టివున్నట్టు కాపడదు. మళ్ళీ మాబాబు గుడ్డోడు. మా అమ్మ గుడ్డిది. ఆళ్ళిద్దరూ తనువులు చాలించేశారు. ఈ గుడ్డివాళ్ళను మమ్మ ల్నిద్దర్ని విడిపోకుండా వుండండంటూ లోకానికి వొప్పజెప్పి వెళ్ళిపోయినారు బాబులూ ?" అన్నాడు.

భావనాచార్యులు " అయితే మీ భావుమఅదికి కళ్ళు కన బడతాయి ?" అని ఆశ్చర్యపోయినాడు.

అంధు డంటాడు " కనబడ్డంలోనూ ! సరాయి మగవా డెవరన్నా భార్యవంకచూస్తే పుచ్చెగరేసేస్తాను !" అనేటంత ఋూం మా భావుమఅదిఋూం " అన్నాడు.

భావనాచార్యులు మరొక్కనిమిష మక్కడ నిలబడితే వొట్టు !

.... .... .... .... ....

# నిరుత్తరుని పెళ్లి !

" వెంకట్రాజు, వీర్రాజు, బుచ్చిరాజు " ఈలాంటి పేర్లకుమల్లే, విరాట్రాజు అనే పేరు కలియుగ ప్పేరుగా దోచదు. అది కేవలం ద్వాపర యుగ సంబోధనంగా వుండిపోయి భారతం చదువుతూంటే వినరావడమేగాని, వేరేవరుసను. కీర్తిమోసినట్టు నాకెక్కడా పొడగట్టదు.

చూడొస్తే విరాట్రాజు విగ్రహం గొప్ప విగ్రహంగాను దర్జావంతంగాను ధర్మరాజులుంగారంత ఘనంగాను తోలు బొమ్మల తెరమీద తేటగా కానవస్తుంది.